నవభూమి
జిల్లా అనుబంధం
11 జనవరి,2024 గురువారం | పేజీలు:9
www.epaper.navabhoomi.in


# జ్వరాలతో విలవిల

**కడప-నవభూమి:** పల్లె పట్టణం అనే తేడా లేకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో సీజనల్ వ్యా?ధులు విజృంభించాయి. వైరల్ ఫీవర్‌తో పాటు టైఫాయిడ్, డెంగ్యు, అక్కడక్కడా మలేరియా కేసులు నమోదవుతున్నాయి. వైరల్ జ్వరం వచ్చినా టైఫాయిడ్ వచ్చినా వారం రోజుల పాటు కృంగదీస్తుంది. దీంతో వైద్యం కోసం పరుగులు తీస్తున్నారు. ఇక కడప, ప్రొద్దుటూరు పరిధిలో ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులు రోగులతో కిటకిటలాడుతున్నాయి. స్థోమత ఉన్న కొందరు ప్రైవేటు ఆసుపత్రులకు వస్తున్నారు. ఎక్కుమంది ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. రూ. 3వేల నుంచి రూ. 5వేలు ఖర్చు వైద్యం చాలా ఖరీదైనది. డాక్టరు నాడి పట్టాలంటే కూడా ఫీజు చెల్లించాలి. కడపలో ఓపీ ఫీజు ఆసుపత్రిని బట్టి రూ. 300 నుంచి రూ. 500వరకు ఉంది. ఇక పరీక్షలు చేస్తే తప్ప డాక్టర్ చీటీ రాయడు. దీంతో రక్తపరీక్షలు, ఎక్స్‌రే, స్కానింగ్, మందులు కలుపుకుని సరాసరి ఒక్కొక్కరు రూ. 3వేల నుంచి రూ. 5వేల దాకా ఖర్చు చేస్తున్నారు. జ్వర పీడితులతో ఆసుపతు్రలన్నీ కిటకిటలాడుతున్నాయి. వచ్చిన వారిలో 80 శాతం మందికి రక్త పరీక్షలు చేస్తున్నారు. రోగులతో కిటకిట సీజనల్ వ్యాధుల ధాటికి ఆసుపత్రులు కిటకిటలాడుతున్నాయి. కడప రిమ్స్ ఆసుపత్రిలో మధ్యాహ్నం 11గంటల ప్రాంతంలో సుమారు 150 మందికి పైగా రోగులు వైద్యం కోసం వేచి ఉన్నారు. ఉదయం నుంచి ఓపీ ఫుల్‌గా ఉంటుంది. రోజూ సుమారు 1500కు పైగా ఓపీ ఉంటుంది. అయితే ప్రస్తుతం ఓపీ సంఖ్య పెరిగింది. రోజూ వంద మందికి పైగా సీజనల్ వ్యాధులతో బాధపడుతూ వచ్చేవారే ఉన్నారు. కొందరు ట్యాబ్‌లెట్లు ఇంజక్షన్లు వేసుకుని ఇంటికి వస్తుండగా కొందరు అక్కడే ఉండి ట్రీట్‌మెంటు తీసుకుంటున్నారు. ఓపీ కేంద్రం పై అంతస్తులు రోగులతో కిటకిటలాడుతున్నాయి. పులివెందుల ఏరియా ఆసుపత్రి రోగులతో కిటకిటలాడుతోంది. ఇక్కడకు వచ్చిన ఓపీలో మలేరియా, టైపాయిడ్, వైరల్ ఫీవర్స్, డెంగ్యు కేసులు ఎక్కువగా ఉన్నాయి. మంగళవారం ఒక్కరోజే సుమారు 70 మంది దాకా బాధపడుతూ వైద్యం కోసం వచ్చారు. వేంపల్లె మండలంలోని రాజీవ్‌కాలనీ, ముత్తుకూరు, తప్పెట్లలో జ్వరాల ధాటికి జనం అవస్థలు పడుతున్నారు. వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఒంటిమిట్ట ప్రభుత్వ ఆసుపత్రికి వైరల్ ఫీవర్ బారిన పడిన వారు బారులు తీరారు. చుట్టుపక్కల పల్లెల నుంచి వచ్చి ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. జమ్మలమడుగు డివిజన్‌లో టైపాయిడ్ తీవ్రంగా ఉంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. కాశినాయన మండలంలోని నరసన్నపల్లె గ్రామంలో చలి జ్వరం, దగ్గు జలుబుతో 20 మంది బాధపడుతున్నారు. వీరిలో కొందరికి రక్తకణాలు తగ్గుతున్నాయి. ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. కమలాపురంలోని గొల్లపల్లె, జంభాపురంలో టైఫాయిడ్, డెంగ్యు బాధితులు ఉన్నారు. ఇక్కడ పది మంది దాకా టైఫాయిడ్ బారిన పడగా ఇద్దరికి డెంగ్యు సోకింది. కడపలో ట్రీట్‌మెంటు తీసుకుంటున్నారు. చింతకొమ్మదిన్నెలో టైఫాయిడ్, వైరల్ ఫీవర్లు ఉన్నాయి. సుమారు 200 మంది దాకా వీటి బారిన పడ్డారు. స్థానికంగా కొందరు, కడపలో మరికొందరు ట్రీట్‌మెంటు తీసుకుంటున్నారు. అట్లూరు మండలం గార్లపల్లె గ్రామంలో 150 కుటుంబాలు ఉంటే 50 మంది టైఫాయిడ్, మలేరియా, వైరల్‌ఫీవర్ బారిన పడ్డారు. ప్రొద్దుటూరులోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి జ్వరపీడితులతో కిటకిటలాడుతోంది. ఇక్కడా పెద్ద సంఖ్యలో జ్వరానికి చికిత్స పొందుతున్నారు. పోరుమామిళ్ల మండలంలోని రామాయపల్లెలో 30 మందికి పైగా వైరల్‌ఫీవర్స్, దగ్గుతో బాధపడుతున్నారు. స్థానికంగా ట్రీట్‌మెంటు తీసుకున్నా తగ్గకపోవడంతో ప్రొద్దుటూరు, కడప ఆసుపత్రులకు వస్తున్నారు. బద్వేలు మండల పరిధిలోని లక్ష్మిపాలెంలో 300 కుటుంబాలు ఉంటే 150 కుటుంబాల్లో పిల్లలు, పెద్దలు అందరూ జ్వరాలబారిన పడ్డారు. వీరిలో చాలా మంది బద్వేలులో చికిత్స పొందుతున్నారు. గోపవరం మండలం రామిరెడ్డిపల్లెలో 60 కుటుంబాలు ఉండగా 55 కుటుంబాల వారు జ్వరాలతో బాధపడుతున్నారు. రాచాయిపేట హరిజనవాడలో 10 కుటుంబాలు జ్వరాలతో బాధపడుతున్నాయి. జ్వరపీడితులతో బద్వేలు ప్రభుత్వ ఆసుపత్రి కిటకిటలాడుతోంది. గోపవరం మండలం శిరిగిరిపల్లెలో జ్వరాలతో జనం విలవిలలాడుతున్నారు. ఇక్కడ 300 కుటుంబాలు ఉంటే సుమారు 20 మందికి పైగా జ్వరాలతో బాధపడుతున్నారు. కలసపాడు మండలం మామిళ్లపల్లెలో జ్వరపీడితులు ఉన్నారు. పోరుమామిళ్ల మండలం రామాయపల్లెలో సుమారు 30 మంది దాకా విష జ్వరాల బారిన పడ్డారు.




## ప్రతి ఒక్కరూ పరిశుభ్రత

# పాటించాలి



**కొవ్వూరు-నవభూమి:** ప్రతిఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ బావన రత్నకుమారి అన్నారు. మంగళవారం కొవ్వూరు మున్సిపాల్టీ ఆధ్వర్యంలో స్థానిక విజయవిహార్ సెంటర్‌లో మానవహారం నిర్వహించి, నినాదాలు చేశారు. ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని చేపట్టామని, పట్టణ ప్రజలు మున్సిపల్ సిబ్బందికి సహకరించాలన్నారు. ఇంటింటా చెత్త సేకరణకు వచ్చిన సిబ్బందికి చెత్త అందించాలని, పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించి క్లీన్ కొవ్వూరుగా పట్టణాన్ని తీర్చిదిద్దాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి. రాధాకృష్ణ, ఉద్యోగులు, పారిశుధ్య మేస్త్రీలు, సచివాలయ కార్యదర్శులు, మెప్మా, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఆర్టీసీ బస్టాండ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలి ఆర్టీసీ బస్టాండ్‌లను పరిశు భ్రంగా ఉంచుకోవాలని కొవ్వూరు డిపో మేనేజర్ వైవీవీఎన్ కుమార్ అన్నారు. స్థానిక ఆర్టీసీ డిపో గ్యారేజీ మెయిన్ గేటు వద్ద మంగళవారం గేటు మీటింగ్ నిర్వహించారు. ఏపీఎస్ ఆర్టీసీ స్వచ్ఛత సేవా పక్షోత్సవాల్లో భాగంగా ఆర్టీసీ ట్రాఫిక్, గ్యారేజ్ మెకానికల్ సిబ్బందితో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఆర్టీసీలోని అన్నిశాఖల సిబ్బంది తమ విభాగాలను, బస్సులను, బస్‌స్టేషన్లను పరిశుభ్రం చేసుకోవాలని డీఎం కుమార్ అన్నారు. అనపర్తిలో..ఎమ్మెల్యే నల్లమిల్లి స్థానిక పంచాయతీ కార్యాలయం నుంచి దేవీచౌక్ వరకు అధికారులు, కూటమి నాయ కులు, విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అధికా రులతో కలిసి చీపురు పట్టి రోడ్లను శుభ్రం చేశారు. అనంతరం దేవీచౌక్ వద్ద కెనాల్ రోడ్డుపై మానవహా రంలో పాల్గొని స్వచ్ఛతా హీ సేవా ప్రతిజ్ఞను చేయిం చారు. కార్యక్రమంలో సత్తి దేవదానరెడ్డి, తమలంపూడి సుధాకరరెడ్డి, కొవ్వూరి శ్రీనివాసరెడ్డి, కర్రి వెంకటరామా రెడ్డి, తహసీల్దార్ అనిల్‌కుమార్, ఎంపీడీవో హిమ మహేశ్వరి, ఈవోపీఆర్డీ పద్మజ, ఎమ్ఈవో నల్లమిల్లి సత్తిరెడ్డి పంచాయతీ సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశ, డ్వాక్రా యానిమేటర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశానికి మోదీ సేవలు అవసరం: ఎమ్మెల్యే



## కాంగ్రెస్ పార్టీ మైలవరం నియోజకవర్గం ఇన్చార్జి బొర్రా కిరణ్ తండ్రి బొర్రా వెంకటేశ్వరరావు మృతి

### ఘనంగా నివాళులర్పించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య





**కొండపల్లి, సెప్టెంబర్ 18(నవభూమి):** మున్సిపాలిటీలో అనారోగ్యంతో బొర్రా వెంకటేశ్వరరావు %శ్రీ% మృతి చెందారు.ఆయన మరణవార్త తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య బుధవారం ఉదయం కొండపల్లిగ్రామంలోని వారి నివాసానికి విచ్చేసి, బొర్రా వెంకటేశ్వరరావు భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. వెంకటేశ్వరరావు పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్ధించారు.ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నూబోయన చిట్టి బాబు కొండపల్లి మున్సిపల్ పార్టీ అధ్యక్షులు చుట్టుకుదురు శ్రీనివాసరావు గంగా మధుసూదన్ రావు , ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రకాష్ మరియుస్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు

## మైలవరం ఏసిపిగా నూతనంగా నేడు బాధ్యతలు చేపట్టిన వై. ప్రసాదరావు

**మైలవరం, సెప్టెంబర్ 18,(నవ భూమి):** మైలవరం పోలీస్ అధికారుల మార్పులు చోటుచేసు కున్నాయి. ప్రస్తుతం మైలవరం ఏసిపి గా వై. ప్రసాదరావు బుధవారం భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా, నవభూమి పాత్రికేయులు పత్రికా ముఖంగా అభినందనలు తెలియేచేస్తున్నారు.




## దేశానికి మోదీ సేవలు

# అవసరం: ఎమ్మెల్యే

**నందవరం: -నవభూమి:** మోడీ సేవలు దేశానికి అవసరమని ఎమ్మెల్యే పార్థసారథి అన్నారు. మోడీ 74వ జన్మదినం సందర్భంగా స్థానిక భావసార క్షత్రియ కల్యాణ మంటపంలో యువ మోర్చా ఆధ్వర్యంలో మెగారక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.బీజేపీ జిల్లా అధ్యక్షుడు కునిగిరి నీలకంఠ, పట్టణం అధ్యక్షుడు జిందే సాయి కుమార్‌తో పాటు 74 మంది రక్తదానం చేశారు. బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి, స్వచ్ఛత హి సేవ రాయలసీమ జోన్ ఇన్‌చార్జి గుడిసె దేవానంద్, మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్, విట్టా రమేష్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మలేకర్ శ్రీనివాస్, ఓబీసీ మోర్చా సోషల్ మీడియా రాష్ట్ర కో కన్వీనర్ యూసీ ముని స్వామి, యువ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ ఆచారి, వెల్లల మధుసూదన్ శర్మ రసాలే గోవింద రావు పాల్గొన్నారు.స్వచ్ఛత హి సేవ ర్యాలీ మునిసిపల్ చైర్ పర్సన్ వాల్మీకి శాంత అధ్యక్షతన నిర్వహించిన ర్యాలీని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేపర్ కవర్‌లు, బట్ట కవర్లను ఉపయోగించడం ద్వారా ప్లాస్టిక్ కవర్ల వినియోగం పూర్తిగా తగ్గిపోయే అవకాశం ఉందన్నారు. అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, ఆర్‌వో అస్లాం, అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.ఎమ్మిగనూరు టౌన్: మోదీ జన్మదిన వేడుకలను మంగళవారం బీజేపీ కార్యకర్తలు నిర్వహిచారు. ముఖ్య అతిథి ఎమెల్యే బీవీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు కునిగిరి నీలకంఠ, జిల్లా కార్యదర్శి నరసిం హులు, గుడిసె శివ, జగ్గాపురం చిన్న ఈరన్న పాల్గొన్నారు.దేవనకొండ: పరిశుభ్రతకు



పాటుపడాలని ఎంపీడీవో గౌరీదేవి, ఈవోఆర్డీ సూర్యనారాయణ అన్నారు. కరివేముల గ్రామంలో స్వచ్ఛత సేవను ప్రారంభించారు. గిడ్డయ్య గౌడ్, వన్నూరప్ప పాల్గొన్నారు.హొళగుంద: మండలంలో ఈనెల 17నుంచి అక్టోబర్ 1వ తేదీ వరకు స్వచ్ఛత సేవ నిర్వహించనున్నట్లు డీఎల్‌డీవో‘ నాగేశ్వర్ రావు, ఎంపీడీవో సుహాసినమ్మ, పంచాయితీ కార్యదర్శి రాజశేఖర్ మంగళవారం తెలిపారు. టీడీపీ నాయకులు బీజే పొంపాపతి, దిడ్డి వెంకటేష్ పాల్గొన్నారు కోసిగి: సర్పంచ్ సంజిపోగు అయ్యమ్మ, పంచాయతీ కార్యదర్శి మహ్మద్ అలీ ఆధ్వర్యంలో వాల్మీకిసర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. టీడీపీ నాయకులు ముత్తురెడ్డి, రామిరెడ్డి, జ్ఞానేష్, పెండ్యాల భరద్వాజశెట్టి, కొండగేని ఈరా రెడ్డి, ఎంపీటీసీ రాజు, మహాదేవ, వెంకటేశ్ పాల్గొన్నారు.కౌతాళం: ఎంపీడీవో సుబ్బరాజు ఆధ్వర్యంలో విద్యార్థులు, గ్రామ కార్యదర్శి శివప్ప, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణతో కలసి ర్యాలీ చేపట్టారు. వల్లూరులో తెలుగు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి అడివప్ప గౌడ్ గ్రామ ప్రజలు, అశావర్కర్లు పాల్గొన్నారు.ఆలూరు: ప్రధాన నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా మంగళవారం ఆలూరు పట్టణంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, అధికారులు స్వచ్ఛత ర్యాలీ నిర్వహించారు.విద్యార్థులు ఇప్పటి నుంచే స్వచ్ఛతను అలవర్చుకోవాలని టీడీపీ నాయకుడు గురురాజారావు దేశాయి అన్నారు. సర్పంచ్ సావిత్రి, ఏవో కృష్ణమూర్తి ఆధ్వర్యంలో స్వచ్ఛత సేవ నిర్వహించారు. మాజీ సర్పంచ్ రామన్నగౌడు, లక్ష్మి నారాయణ, తోటపాండు, దానియల్, విద్యాకమిటి చైర్మన్ శివ పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

**మార్కాపురం -నవభూమి:** ప్రతి ఒక్కరూ ఇళ్లతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సబ్‌కలెక్టర్ వెంకట్ త్రివినాగ్ అన్నారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మార్కాపురం మున్సిపల్ కార్యాలయం నుంచి అవగాహన ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ స్వయంగా చీపురుపట్టి రోడ్లను ఊడ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిరణ్, టీడీపీ నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ ఇన్‌చార్జ్ కందుల రామిరెడ్డి, నాయకులు వక్కలగడ్డ మల్లికార్జునరావు, తాళ్లపల్లి సత్యనారాయణ, వెంకట్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, నూనె శివారెడ్డి, జనసేన నాయకుడు సయ్యద్ సాదిక్, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ పీవీ కృష్ణారావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.బేస్తవారపేట : ప్రతివ్యక్తి పచ్చదనం పరిశుభ్రత పాటించాలని ఏపీడీ భాస్కరరావు అన్నారు. మంగళవారం బేస్తవారపేట జాతీయ ఉపాధి పథకం క్లస్టర్ ఆధ్వర్యంలో ప్లాంట్-4 మధర్ కార్యక్రమం నిర్వహించారు. ప్రధాన వీధిలో ర్యాలీ నిర్వహించి ప్రజావైద్యశాలలో ఏపీడీ కార్యలయం వద్ద మొక్కలు నాటారు. పచ్చదనం-పరిశుభ్రత గురించి వివరించారు. కార్యక్రమంలో ఏపీడీ భాస్కరరావు, ఎంపీడీవో టి.పార్వతి, ఏపీవో గురువరకుమార్, టెక్నికల్ అసిస్టెంట్‌లు అంబటి రమేష్, బాలకృష్ణ, మూర్తి, సుబ్బారెడ్డి, శంకర్, ప్రవీణ్, కార్యదర్శులు పాల్గొన్నారు.పెద్దారవీడు : పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహద పడతాయని తహసీల్దార్ శైలేంద్రకుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శైలేంద్ర కుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ విజయవంతం చేయాలన్నా రు. పరిసరాల పరిశు భ్రత, మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు జీవనవిధానంలో భాగస్వామ్యం కావాల న్నారు. కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబరు 2 వరకూ గ్రామ పంచాయతీలలో ప్రత్యేక పారిశుధ్య కార్యాక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొ న్నారు. కార్యాక్రమంలో ఎంపీడీవో రాజ్‌కుమార్, సర్పంచ్ దుగ్గెం చెన్నమ్మ, ఈవోపీఆర్‌డీ సతీష్, టీడీపీ నాయకులు గొట్టం శ్రీనివాసులరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.మార్కాపురం రూరల్ : పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరమవుతాయని ఎంపీడీవో తోట చందన అన్నారు. మండలంలోని రాయ వరం గ్రామంలో మంగళవారం స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నాయకులు, అధికారులతో కలిసి నిర్వహించారు.



## బొర్రా వేంకటేశ్వర రావుకు గన్నె నివాళులు



**కొండపల్లి, సెప్టెంబర్ 18(నవభూమి):** మైలవరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బొర్రా కిరణ్ తండ్రి బొర్రా వెంకటేశ్వరావు భౌతికా కాయాన్ని కొండపల్లిలోని వారి ఇంటికి వద్ద సందర్శించి పూలమాల వేసి నివాళు లర్పించిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్నా) అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## సీనియర్ నేత బొర్రా కిరణ్‌కి పితృవియోగం

### బొర్రా వెంకటేశ్వరావు మృతి

### ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు



**ఇబ్రహింపట్నం, సెప్టెంబర్ 18(నవభూమి):** మైలవరం నియోజకవర్గ సీనియర్ నాయకులు బొర్రా కిరణ్ కి పితృవియోగం కలిగింది. ఆయన తండ్రి బొర్రా వెంకటేశ్వరరావు మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు బుధవారం నాడు కొండపల్లి మున్సిపాలిటీలోని వారి నివాసానికి విచ్చేసి ఆయన పార్ధీవ దేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బొర్రా వెంకటేశ్వరరావు పవిత్రాత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్ధించారు. బొర్రా కిరణ్ ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. స్థానిక ఎన్డీఏ మహాకూటమి నాయకులు పాల్గొన్నారు.

## గడప గడపకు నిత్యావసర వస్తువుల పంపిణీ

### వైసిపి నాయకులు

**విజయవాడ, సెప్టెంబర్ 18(నవభూమి):** మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో మాజీ మంత్రి, శాసనమండలి సభ్యులు బొత్స సత్యనారాయణ పర్యవేక్షణలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో వరద ముంపు ప్రాంతాలు గురైన బాధితులకు పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి షేక్ ఆసిఫ్ ఆధ్వర్యంలో 55వ డివిజన్ కార్పొరేటర్ సీరంశెట్టి పూర్ణచంద్రరావు తో కలిసి కంసాలిపేట ప్రాంతంలో ఆసిఫ్ మరియు వైసీపీ పార్టీ నాయకులు గడప గడప కు నిత్యావసర వస్తువులు పంపిణీ చేసారు.



## బాపులపాడు మండల డీలర్స్ అసోసియేషన్‌లో నెలమామూళ్లు కోసం

# చీలికలు తీసుకొస్తున్న పిడిఎస్ డిటి ప్రధాన్

◆ వాదిస్తున్న డీలర్లపై 6ఏ కేసులు నమోదు చేసిన డిటి ప్రధాన్



**హనుమాన్‌జంక్షన్, సెప్టెంబర్ 18 :** బాపులపాడు మండల డీలర్ల పై పిడిఎస్ డిటి ప్రధాన్ చేస్తున్న వ్యాఖ్యలను, దాడులను ఖండిస్తున్నామని బాపులపాడు మండల అసోసియేషన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం బాపులపాడు తహశీల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్ల అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆర్నేపల్లి శేఖర్ మరియు కమిటీ మెంబర్లు మాట్లాడుతూ పిడిఎస్ డిటిగా ప్రధాన్ బాధ్యతలు తీసుకున్నప్పటినుంచి డీలర్ల అసోసియేషన్ లో చీలికలు మొదలయ్యాయని దానికి కారణం మొదటి నుండి నెలమామూళ్లు ఇవ్వాలని డీలర్ల పై ఒత్తిడి తీసుకొచ్చేవాడని దీనిపై మండల అధ్యక్షుడు తిరస్కరించలేక కాలయాపన చేస్తూ ఉండటంతో డీలర్లు అందరినీ విభజించు పాలించు అనే విధంగా మాపై ఒత్తిడి తీసుకువస్తూ మాలో మాకే గొడవలు అయ్యే విధంగా ప్రోత్సహిస్తున్నాడని వాపోయారు. అందులో భాగంగానే అమాయకమైన ఇద్దరు మహిళా డీలర్ల పై కక్షపూరితంగా 6ఏ కేసులు నమోదు చేశాడు. దీనిపై ప్రశ్నించిన కమిటీ మెంబర్లకు నాది ఏమీ లేదని గత ప్రభుత్వం లోని వైసీపీ నాయకులు కేసు నమోదు చేసే విధంగా ఒత్తిడి తీసుకొచ్చారని నాయకులపై నెపం నెట్టేసి దాట వేశాడు. ప్రస్తుతం ప్రభుత్వం మారినా కూడా ఆయన ప్రవర్తనలో మార్పు రాలేదు. ఇది ఏంటని అడిగితే ప్రస్తుతం ఉన్న జనసేన నాయకులు పేర్లు చెప్పుకుంటూ పబ్బం గడుపుకుంటున్నాడు. ఈ క్రమంలో బుధవారం ఉదయం పీడీస్ డిటి ప్రధాన్ డీలర్ల అధ్యక్షుడు శేఖర్ కి ఫోన్ చేసి తహసిల్దార్ కార్యాలయానికి రావాలని పిలవటంతో అక్కడికి వచ్చిన శేఖర్ ను అసోసియేషన్ పేరు చెప్పి ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు దగ్గర మీరు మీ డీలర్లు నాపై కంప్లైంట్ ఇచ్చారని నాకు తెలిసిందని ఈ విషయంలో మిమ్మల్ని ఎవరిని వదిలేది లేదని అందరి అంతూ చూస్తాను అంటూ, అసలు నా మీద కంప్లైంట్ ఇవ్వడానికి నువ్వే ఎవడ్రా అంటూ భయభ్రాంతులకు గురి చేశారని బాధతో ఆవేదన వెళ్లగక్కుతూ ఇన్నాళ్ళు ఉపేక్షించిన, ప్రభుత్వాలు మారినా, నాయకులు మరీనా ఆయనలో ఎలాంటి మార్పు రాలేదని, కాబట్టి దీనికి నాయకులు, అధికారుల దృష్టికి తీసుకురావాలనే ఉద్దేశంతోనే ఈ ప్రకటన విడుదల చేస్తున్నట్లు డీలర్లు పేర్కొన్నారు. ఈ విషయంపై కృష్ణాజిల్లా మరియు రాష్ట్ర సంఘాలు కూడా మాకు మద్దతు తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అసోసియేషన్ కార్యదర్శి కగ్గ గాంధీ, కృష్ణాజిల్లా ఉపాధ్యక్షుడు ధారావతు హరికృష్ణ, కమిటీ మెంబర్లు ఆకునూరి మాణిక్యాలరావు, మాతంగి కిషోర్, నల్ల పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## సిటీ డయాగ్నోస్టిక్ సెంటర్

# ప్రారంభమెన్నడో?

**విశాఖపట్నం, –నవభూమి:** విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (విమ్స్)లో సిటీ డయాగ్నోస్టిక్ సెంటర్ ప్రారంభంపై స్పష్టత కొరవడింది. నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ని?ధులు రూ.21 కోట్లతో భవనాల నిర్మాణమైతే పూర్తిచేశారు. కానీ ఏడాది దాటుతున్నా ఇప్పటికీ ప్రారంభించలేదు. పరికరాలు కొనుగోలు ప్రక్రియ కూడా ఇంకా పూర్తికాలేదని చెబుతున్నారు. ఉచితంగా ఖరీదైన పరీక్షలు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి మూడు సిటీ డయాగ్నోస్టిక్ సెంటర్లను మంజూరుచేసింది. ఇందులో ఒకటి విమ్స్‌లో, మరో రెండింటిని విజయవాడ, తిరుపతిల్లో ఏర్పాటు చేస్తున్నారు. ఈ సెంటర్‌లో నిరుపేద రోగులకు ఉచితంగా అత్యంత ఖరీదైన సీటీ, ఎంఆర్‌ఐతోపాటు దీర్ఘకాలిక వ్యాధులు నిర్ధారణకు అవసరమైన పరీక్షలను చేయ నున్నారు. ముఖ్యంగా కేన్సర్ వంటి వ్యాధుల నిర్ధారణకు శాంపిల్స్‌ను ఇప్పటికీ ముంబై వంటి ప్రాంతాలకు పంపి స్తున్నారు. అటువంటి పరీక్షలను ఇక్కడే ఉచితంగా చేయ నున్నారు. ఈ సెంటర్ ఏర్పాటైతే ఉత్తరాంధ్ర ప్రాంత ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని, ఆర్థిక భారం తగ్గ తుందని వైద్య వర్గాలు చెబుతున్నాయి. అంతటి, ముఖ్యమైన ఈ సెంటర్‌ను వీలైనంత వేగంగా అందుబాటులోకి తెచ్చేలా స్థానిక ప్రజా ప్రతినిధులు కృషిచేయాల్సి ఉంది. కేజీహెచ్‌పై తగ్గనున్న ఒత్తిడి..సిటీ డయాగ్నోస్టిక్ సెంటర్ అందుబాటులోకి వస్తే కేజీహెచ్‌పై ఒత్తిడి తగ్గనుంది. ప్రస్తుతం కేజీహెచ్‌లో మాత్రమే సీటీ, ఎంఆర్ఐ వంటి పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నారు. విమ్స్‌లో నామమాత్రపు ధరకు వీటితో పాటు రక్త పరీక్షలను నిర్వహిస్తున్నారు. ఈ సెంటర్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే కేజీహెచ్‌పై ఒత్తిడి తగ్గడంతో పాటు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవకాశం ఉంటుంది. ప్రస్తుతం కేజీహెచ్‌లో ప్రతిరోజూ కనీసం వేయి నుంచి 1,500 మందికి రక్త పరీక్షలు నిర్వహిస్తున్నారు. కనీసం 50 మందికి సీటీ, మరో పది మందికి ఉచితంగా ఎంఆర్‌ఐ పరీక్షలను నిర్వహిస్తున్నారు. అదే సిటీ డయాగ్నోస్టిక్ సెంటర్ పూర్తిస్థాయిలో అందు బాటులోకి వస్తే ప్రతిరోజూ కనీసం 500 మందికి సీటీ, మరో 200 మందికి ఎంఆర్‌ఐ, మరో వేయి మందికి రక్త పరీక్షలను నిర్వహించేందుకు అవకాశం ఉంటుంది. మరో బిల్డింగ్ రీజనల్ డ్రగ్ స్టోర్..సిటీ డయాగ్నోస్టిక్ సెంటర్‌ను ఆనుకునే మరో భవనాన్ని నిర్మిస్తున్నారు. సిటీ డయాగ్నోస్టిక్ భవన నిర్మాణ వ్యయం రూ.12 కోట్లు కాగా, మరో భవన నిర్మాణం వ్యయం రూ.9 కోట్లు. ఈ భవనాన్ని రీజనల్ డ్రగ్ స్టోర్‌గా వినియోగించ నున్నారు. ఈ రెండింటినీ ఒకేసారి అందుబాటులోకి తీసుకువచ్చేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. రీజనల్ డ్రగ్ స్టోర్‌లో మందులు నిల్వ చేయనున్నారు. ఆరు నెలలకు సరిపడా మందులు, ఇంజెక్షన్లు వంటివి నిల్వ చేసుకునే అవకాశం ఉంటుంది. ఇక్కడి నుంచే ఉమ్మడి ఉత్తరాంధ్ర జిల్లాలకు మందులను పంపిణీ చేయనున్నారు. అయితే సిటీ డయాగ్నోస్టిక్ సెంటర్ ప్రారంభించాలంటే అవసరమైన పరికరాలు కొనుగోలు చేయాలి. దీనికి మరింత సమయం పట్టే అవకాశం ఉందని చెబుతున్నారు.



## బోర్రా వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించిన వైయస్ షర్మిల



**కొండపల్లి, సెప్టెంబర్ 18(నవభూమి:** బొర్రా వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులకు ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తన ప్రగాఢ సానుభూతి తెలియచేసారు.బోర్రా కిరణ్ కు ధైర్యం చెప్పి కుటుంబ సభ్యులకు, అండగా నిలవాలని ఆమె కోరారు..పార్టీ ఒక సీనియర్ మరియు నిజాయితీగల నాయకుని కోల్పోయిందని ఆవేదన చెందారు.

## శాంత కుమారికి పలువురు నేతలు నివాళి



**ఉప్పలగుప్తం నవభూమి** అమలాపురం నియోజకవర్గం, ఉప్పలగుప్తం మండలం, ఉప్పలగుప్తం వాస్తవ్యులు సీనియర్ టిడిపి నాయకులు మాజీ ఎంపీటీసీ పోలిశెట్టి భాస్కరావు భార్య శ్రీమతి శాంతకుమారి ఇటీవల మరణించినారు. వారి కుటుంబ సభ్యులను వివిధ రాజకీయ నాయకులు బుధవారం పరామర్శించి నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, ద్వారంపూడి భాస్కర్ రెడ్డి, నిమ్మకాయల జగ్గయ్య నాయుడు,మండల అధ్యక్షులు అరిగెల నానాజీ, , అంబేద్కర్ జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు దేశంశెట్టి లక్ష్మినారాయణ, జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి నల్లా స్వామి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ దున్నాల దుర్గ, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, పేయ్యల దుర్గారావు,సర్పంచ్ యరంశెట్టి రామచంద్రరావు, టీడీపీ నాయకులు బూసి బుచ్చి దొర, రమణం మధు. గ్రామ కమిటీ అధ్యక్షులు చిక్కం కాసు బాబు. చీకట్ల యేసుబాబు, నడింపల్లి సుబ్బరాజు,గాలిదేవర సురేష్.రంబాల శ్రీను. తదితరులు పాల్గొన్నారు







### నేషనల్ హైవే 65 రాష్ట్ర సరిహద్దు బ్రిడ్జికి

# మరమ్మతులకు దిక్కేది



సామాజిక కార్యకర్త మెటికల శ్రీనివాసరావు

**గరికపాడు , సెప్టెంబర్ 18(నవభూమి):** జగ్గయ్యపేట మండలం,గరికపాడు గ్రామ రాష్ట్ర సరిహద్దు హైదరాబాద్ నుండి విజయవాడ వెళ్ళే నేషనల్ హైవే 65 పై ఉన్న పాలేరు బ్రిడ్జీ ఒక్క వైపు రాష్ట్ర సరిహద్దు ప్రధాన రవాణా రహదారి బ్రిడ్జి అంచులు పాడై నేటికి సుమారు 15 రోజులు దాటుతున్న పట్టించుకునే నాధుడు లేరని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నేషనల్ హైవే 65 మెయింటనెన్స్ కోసం వాహనదారుల వద్ద నుండి టోల్ ఫీజులు వసూలు చేసే శ్రద్ధ టోల్ మేనేజ్మెంట్ వారు ఉండగా, పాడైన బ్రిడ్జీని యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయించే దాంట్లో ప్రభుత్వ నేషనల్ హైవే అథారిటీ మరియు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చేందారని పలువురు వాహనదారులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికే గరికపాడు గ్రామ రాష్ట్ర సరిహద్దు వద్ద వరదల కారణంగా పాడైన ఒన్ సైడ్ బ్రిడ్జిని మరమ్మతులు చేయాని టోల్ గేట్ యాజమాన్యానికి టోల్ ఫీజులు వాహనాలకు ప్రయాణించే వారు ఎందుకు చెల్లించాలని పలువురు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు టోల్ గేట్ యాజమాన్యానికి వత్తాసు పలుకుతూ బ్రిడ్జిని మరమ్మతులు చేయలేని వారికి టోల్ ఫీజు వసూలుకు సహకారం అందించే శ్రద్ధ వరదలో పాడైన బ్రిడ్జిని యుద్ధప్రాతిపధికన పునః నిర్మించి,వాహనదారులకు అసౌకర్యం కలిగించకుండా చూడటం లేదని వాహనదారులు వాపోతున్నారు.నేషనల్ హైవే 65 పాలేరు రాష్ట్ర సరిహద్దు బ్రిడ్జి ని యుద్ధ ప్రాతిపదికన మరమ్మతుల చేయించలేకపోవడం పట్ల ప్రభుత్వ తీరును వాహనదారులు పలు ఆక్షేపణలను వ్యక్తం చేస్తున్నారు.నేషనల్ హైవే 65 బ్రిడ్జిని యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయని టోల్ గేట్ యాజమాన్యానికి టోల్ ఫీజులు ఎందుకు చెల్లించాలని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైన నేషనల్ హైవే 65 రాష్ట్ర సరిహద్దు పాలేరు రవాణా వన్ వే పై పాడైన పాలేరు బ్రిడ్జీని పునః నిర్మించి వాహనదారులకు అసౌకర్యం కలగకుండా యుద్ధప్రాతిపదికన నిర్మించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపటాలని వాహనదారుల తరుపున సామాజిక కార్యకర్త మెటికల శ్రీనివాసరావు ప్రభుత్వాని కోరుతున్నారు.

### ఎస్ పి ఆదేశాలతో చింతూరులో

# గంజాయిపై ఉక్కుపాదం

## ఏ ఎస్ పి పంకజ్ కుమార్ మీనా



**చింతురు నవభూమి న్యూస్ :** – గంజాయి నిర్మూలనకై రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్ పి అమిత్ బర్దార్ ఆదేశాలతో చింతూరు సబ్ డివిజన్ పరిదిలోని చింతూరు పోలీస్ స్టేషన్ పరిదిలో వాహన తనికిలు నిర్వహించినప్పుడు 100 కేజీల గంజాయిని పట్టుకొనికేసు నమోదుచేయడం జరిగింది అని విలేకరుల సమావేశంలో ఏ ఎస్ పి పంకజ్ కుమార్ మీనా తెలిపారు.ఈ కేసులో ఒడిషా లోని కుర్మనురు నుండి మహారాష్ట్ర కు 100 కేజీల గంజాయిని స్విఫ్ట్ కారు లో అక్రమ రవాణా చేస్తున్న మహారాష్ట్ర కు చెందిన స్వప్నిల్ రాతీలాల్ కోలి మరియు ఆకాష్ విలాస్ చవాన్ లను చింతూరు పోలీస్ స్టేషన్ ఎదురుగ చింతూరు పోలీసులు పట్టుకున్నారు. వీరి మీద కేసును నమోదు చేసి వారి వద్ద నుండి కారును మరియు 100 కేజీల గంజాయిని స్వాధీనపరుచుకున్నారు.ఈ సందర్భంగా చింతూరు ఏ ఎస్ పి మాట్లాడుతూ గంజాయి నిర్మూలనకై రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో బాగంగా చింతూరు సబ్ డివిజన్ పరిదిలో జూన్ 2024 నుండి 24 గంజాయి కేసులను నమోదు చేసి 64 మంది నిందుతులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 1,13,75,000/- రూపాయల విలువ గల 2,275 కేజీల గంజాయిని స్వాధీన పరచుకోవడం జరిగింది. ఇక ముందు కూడా చింతూరు సబ్ డివిజన్ పరిదిలో ముమ్మర వాహన తనిఖీలు నిర్వహించి గంజాయి రవాణాను అరికడతామని తెలిపారు. అంతరాష్ట్ర పోలీసులుతో కో-ఆర్డినేషన్ పెట్టుకొని బయట రాష్ట్రాలులో ఉన్న గంజాయి నిందుతులని కూడా పట్టుకుంటామని తెలిపినారు.ఈ కార్యక్రమంలో చింతూరు ఎస్ ఐ శ్రీనివాసరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# తప్పుడు ప్రచారం తగదు

**సాలూరు:-నవభూమి:** తమపై తప్పుడు ప్రచారాలు తగవని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. ఆమె మంగళవారం స్థానిక విలేకర్లతో ఫోన్‌లో మాట్లాడారు. ఆగస్టు 29న విజయవాడలోని తన నివాసంలో కొడుకు పుట్టినరోజు వేడుకలు జరుపుకొని, ఈనెల 1న కుటుంబ సభ్యులతో శ్రీవారి దర్శనం చేసుకుని, అనంతరం విజయవాడ వెళ్లానని చెప్పారు. అయితే కొందరు.. తాను, తన కుటుంబ సభ్యులు తిరుపతిలోని పద్మావతి గెస్ట్‌హౌస్‌లో తన కొడుకు పుట్టినరోజు వేడుకలు నిర్వహించినట్టు ఆరోపిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారన్నారు. ఇది తగదని, భగవంతుడు తప్పక వారికి శిక్షిస్తాడని అన్నారు.ప్రజాదరణ చూసి తట్టుకోలేకపోతున్నారు మంత్రి సంధ్యారాణికి వస్తున్న ప్రజాదరణ చూసి తట్టుకోలేకపోతున్నారని టీడీపీ పట్టణ అధ్యక్షుడు నిమ్మాది తిరుపతిరావు, జనసేన నాయకుడు శివకృష్ణ అన్నారు. వారు సాలూరులో మాట్లాడుతూ మంత్రిపై తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# మిస్డ్ కాల్‌తోనే బిజెపి సభ్యత్వ నమోదు




**మాడుగుల సెప్టెంబర్ 19 నవభూమి** ఒక మిస్డ్ కాల్ తోనే బిజెపి సభ్యత్వ నమోదు ను ఆరు సంవత్సరాలు పాటు అందిస్తున్నామ ని అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ పేర్కొన్నారు. మంగళవారం మాడుగుల లో జరిగిన సమావేశంలో పాల్గొన్న రమేష్ మాట్లాడుతూ 8800002024 అనే ఫోన్ నెంబర్ కు మిస్డ్ కాల్ ఇవ్వడం ద్వారా బిజెపి సభ్యత్వ నమోదు అందిస్తున్నామన్నారు.నరేంద్ర మోదీ పుట్టిన రోజు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించ మన్నారు. దేశ ఆర్థిక అభివృద్ధి నరేంద్రమోదీ లక్ష్యం అన్నారు.అనంతరం మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్య నారాయణ మూర్తి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి బీజేపీ తోనే ముడిపడి ఉందని బిజెపి తో స్నేహపూర్వకంగా ఎప్పుడు తామంతా ఉంటామన్నారు. ఈ సందర్భంగా సాగరం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు పాము వెంకటరావు తదితరులు బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. మోదీ పుట్టినరోజు పురస్కరించుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గవిరెడ్డి రామానాయుడు,పైలా ప్రసాద్,పుట్టా గంగయ్య మండల సంతోషి సుబ్బలక్ష్మి ,జనసేన పార్టీ నుండి నియోజకవర్గ ఇన్చార్జి రాయపురెడ్డి కృష్ణ, దంగేటి సూర్యారావు బుద్దాల రమణ, షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి లో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేసిన ఎంపీ



**మాడుగుల సెప్టెంబర్ 19 నవభూమి** భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా నియోజక వర్గ కేంద్రం మాడుగుల లో ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ చేతులు మీదుగా రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు.ఆయనకు ముందుగా ఆసుపత్రి వైద్యాధికారి చంద్రశేఖర్ ఆధ్వర్యం లో వైద్య సిబ్బంది వారికి ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం నియోజక వర్గం ఎమ్మెల్యే బండారు సత్య నారాయణ మూర్తి పాల్గొన్నారు.ఆయనను కూడా ఆసుపత్రి వైద్య సిబ్బంది ఆయనకు పుష్ప గుచ్చం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధికి రూ.10 లక్షల విరాళం

**వేంపల్లె, నవభూమి** విజయవాడ వరదల్లో తీవ్రంగా నష్టపోయిన బాధితులకు అండగా మేమున్నామంటూ పులివెందుల నియోజకవర్గ టీడీపీ నేతలు ముందుకొచ్చారు. పులివెందుల టీడీపీ ఇన్‌చార్జి బీటెక్ రవి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు రూ.10లక్షల చెక్కును మంగళవారం అందించారు. బీటెక్ రవి సొంత నిధులు రూ.6లక్షలు, దాతల నుంచి పులివెందుల నియోజకవర్గంలో సేకరించిన రూ.4లక్షలను సీఎంకు అందించారు. మాజీ గ్రంథాలయ చైర్మన్ బాలస్వామిరెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి జయరామిరెడ్డి, మండల కన్వీనర్ మునిరెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షబ్బీర్, మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర, శ్రీరామిరెడ్డి, చాగలేరు భాస్కర్‌రెడ్డి, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం

## ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య




**జగ్గయ్యపేట , నవభూమి, సెప్టెంబర్ 18:** జగ్గయ్యపేట పట్టణంలో మున్సిపల్ ఆఫీస్ నందు నిర్వహించిన స్వచ్ఛత హీ ర్యాలీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతోనే ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని అన్నారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొనుట ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమం ద్వారా ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. డెంగ్యూ, మలేరియా వ్యాధుల నుండి పరి రక్షించుకోవచ్చని తెలిపారు.నీటి కాలుష్యాన్ని నియంత్రించవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు, కౌన్సిలర్లు సంగెపు బుజ్జిబాబు,గొట్టే నాగరాజు, ఇర్రి నరసింహారావు, గింజుపల్లి వెంకట్రావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

# తిరువూరు నియోజకవర్గ మహిళలకు పోలీసు శాఖ హెచ్చరిక



**తిరువూరు, సెప్టెంబర్ 18( నవ భూమి):** తిరువూరు,విస్సన్నపేట, గంపలగూడెం,ఏ.కొండూరు మండలాల్లో " చైన్ స్నాచింగ్ దొంగలు బ్లూ కలర్ షర్ట్,బ్లూ కలర్ పల్సర్ బైక్ పై హెల్మెట్ ధరించి సంచరిస్తూ మహిళల నుండి బంగారు గొలుసులను అపహరించే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఎవరికైనా అనుమానం వస్తే తక్షణమే పోలీసులకు కింద పేర్కొన్న పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని కోరారు.తిరువూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ నంబర్:8332883806,తిరువూరు సెక్టార్-1ఎస్సై 9440796451,తిరువూరు సెక్టార్-2 ఎస్సై 9440796452 ,ఏ.కొండూరు ఎస్సై: 9440900963,గంపలగూడెం ఎస్సై :9440796454,విస్సన్నపేట ఎస్సై: 9440796453.

# అన్నదాన కార్యక్రమానికి ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ బియ్యం వితరణ

**ఎటపాక నవభూమి న్యూస్ :-** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం కృష్ణ వరం గ్రామంలో ఏర్పాటుచేసిన వినాయక ఉత్సవా కార్యక్రమానికి ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ అన్నదాన కార్యక్రమానికి జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ 50 కేజీల బియ్యాన్ని ట్రస్ట్ సభ్యుల ద్వారా ఉత్సవ కమిటీ వారికి అందజేయడం జరిగింది. అందరూ సుఖశాంతులతో ఉండాలని, శాంతిభద్రతలను కాపాడుకోవాలని, సోదర భావాన్ని పెంపొందించుకోవాలని, అందరి సంతోషమే తన సంతోషమని భావిస్తూ ఈ కార్యక్రమాన్ని శాంతియుత వాతావరణం లో జరిపించాలని జమాల్ ఖాన్ ఈ సందర్భంగా కోరినారు. ఈ కార్యక్రమంలో జెకె సిటీ ట్రస్ట్ సభ్యులు కనితీ మదు,సాయం రామ్,యూత్ సభ్యులూ, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# కోతుల గుట్ట ప్రభుత్వ ఆసుపత్రిలో స్వచ్ఛత హై సేవా కార్యక్రమం

## పరిసరాలు శుభ్రం చేసిన వైద్యులు, వైద్య సిబ్బంది





**కూనవరం నవభూమి న్యూస్ :-** కూనవరం మండలం కోతులగుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు బుధవారం నాడు స్వచ్ఛత హై సేవా కార్యక్రమంంలో బాగం గా వైద్యాధికారులు,వైద్య సిబ్బంది పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణంతో పాటు ఆసుపత్రి పరిసరాలలో ఉన్న చెత్తా, పొదలు , శుభ్రం చేయడం జరిగింది. అలాగే ఆసుపత్రి ప్రాంతంలో వేసిన ప్లాస్టిక్ ను కూడా తొలగించడం జరిగింది. ఆసుపత్రి వాతావణం పరిశుభ్రంగా ఉంచేలా ప్రతీ ఒక్కరూ చూడాలని సూపరింటెండెంట్ డా. కె. మహేశ్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమం లో వైద్యులు డా. వివేక్ నాయక్, డా.సి.తేజ, గైనకాలజిస్టు డా.పి.శ్వేత, ఫార్మసీ ఆఫీసర్ తుష్టి జోగారావు, శానిటేషన్ సూపర్ వైజర్ కె.సాయికుమార్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి, ఎన్.ఆర్.సీ కౌన్సిలర్ కె. రమేష్,సిబ్బంది వై. అనసూర్య, శ్రావణి, బి. లక్ష్మి, రామాంజనేయులు, సుబ్బారావు, తేజ, జోగయ్య, అఖిల్, బాపిరాజు, ప్రసాద్, సతీష్, కూరం రాజు తదితరులు పాల్గొన్నారు.

# మోద కొండమ్మ ను దర్శించుకున్న ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే బండారు

**మాడుగుల సెప్టెంబర్ 19 నవభూమి** నియోజక వర్గ కేంద్రం మాడుగుల లో అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ మంగళవారం పర్యటించారు.ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం ఉత్తరాంధ్ర ఇలవేల్పు మాడుగుల గ్రామ దేవత మోద కొండమ్మ ను ఎంపీ సిఎం రమేష్ మరియు నియోజక వర్గం ఎమ్మెల్యే బండారు సత్య నారాయణమూర్తి అమ్మవారి ని దర్శించుకున్నారు.ముందుగా ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పల రాజు ఘనంగా స్వాగతించారు.అనంతరం ఆలయ కమిటీ ప్రతినిధులు పుప్పాల అప్పల రాజు, శ్రీనాధు శ్రీనివాస రావు దంగేటి సూర్యా రావు తదితరులు వారికి శాలువా తో సత్కరించి అమ్మవారి జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

